క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



బాధిత కుటుంబ సభ్యులతో రవికాంత్‌గౌడ్

కడ్తాల్: ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉంటామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఈర్లపల్లి రాజు, ఈర్లపల్లి బాలయ్య, జంగం పెంటయ్య, రాంచంద్రయ్య, కోమిటీ, గఫార్, బుద్ధమ్మ, పెంటమ్మ, ఉస్మాన్ కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున తొమ్మిది కుటుంబాలకు రూ.45వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యురాలు ఉమావతి, నాయకులు సుమన్, పాష, కరుణాకర్ తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని తిమ్మరాసిపల్లి గ్రామానికి చెందిన జంగయ్యకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.4లక్షల ఎల్‌ఓసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు శనివారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎల్‌ఓసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓనం వేడుకలు



వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, విజయ్‌కుమార్ తదితరులు

నాగోలు: కులమతాలకీతంగా ఓనం పండుగను కేరళ ప్రజలు జరుపుకుంటరని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. నాగోలు సుప్రజా హాస్పిటల్ ఎండీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఓనం వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, ఏపూరి సోమన్న, బీసీబాలలక్ష్మీ, కేరళ సిస్టర్స్ పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నాగోలు: వికలాంగుల పింఛన్ రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు అన్ని రకాల చేయూత పింఛన్ రూ. 4 వేలు పెంచాలని ఈ నెల 8 న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కొత్తపేట డివిజన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రాజశేఖర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కొత్తపేట డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రకటించిన పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 8 రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరుశురాములు, ధర్మారపు అశోక్, ఇరుగు నాగరాజ్, ఇరుగు చంటి రవి, విహెచ్‌పీఎస్ నాయకులు చిత్తలూరి వేణుగౌడ్, బర్పటి ఎల్లన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

కందుకూరు: బీజేపీ కందుకూరు మండల పూర్తి కమిటీని జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కమిటీని అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి శనివారం ప్రకటించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ఇంద్రకంటి రవీందర్‌గౌడ్, అచ్చన సురేష్, క్లాం సుధాకర్‌రెడ్డి, గౌర పర్వతాలు, ప్రధాన కార్యదర్శులుగా చిలుకల రఘునందన్, గౌర ప్రభాకర్, కార్యదర్శులుగా కుమ్మరి నర్సింహ, తాళ్ల బాలేష్, మాదారం కృష్ణగౌడ్, అచ్చన పద్మపాండు, కోశాధికారిగా సరోజనాయక్‌తో పాటు మరో 30 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



మంచాల: తాళ్లపల్లిగూడలో గణపతి శోభాయాత్ర



ఆమనగల్లు: గణనాథుడి పూజలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్: మైసమ్మ కాలనీ లడ్డూను రూ.1.05 లక్షలకు కైవసం చేసుకున్న సాయికిరణ్



మంచాల: ఆరుట్ల గణనాథుడి పూజలో ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మధు తదితరులు

ఘనం.. నిమజ్జనం

ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో నిబంధనలకు అనుగుణంగా గణనాథుల నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగింది. శనివారం ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజల అనంతరం వినాయక శోభాయాత్ర నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణపతిని ప్రత్యేక వాహనాల్లో ఉంచి గంగమ్మ ఒడికి తరలించారు. డప్పుచప్పుళ్లు, కోలాటాలు, యువత నృత్యాల నడుమ ఊరేగింపు కొనసాగింది. నవరాత్రి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన లడ్డూ వేలం పోటాపోటీగా కొనసాగింది.

– ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు నెట్‌వర్క్



ఆమనగల్లు: సురసముద్రం వద్ద గణనాథుల నిమజ్జనం



తుర్కయంజాల్: నిమజ్జన ప్రక్రియను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ సత్తయ్య తదితరులు



ఇబ్రహీంపట్నం: శేరిగూడ చెక్‌డ్యాంలో పవన్‌పురి కాలనీ గణనాథుడి నిమజ్జనం



ఇబ్రహీంపట్నం: రూ.3.55లక్షలకు దక్కించుకున్న రఘుగుప్తా



ఇబ్రహీంపట్నం రూరల్: కొంగరకలాన్‌లో రూ.2.15లక్షలకు గోవర్ధన్, మధు



ఆమనగల్లు: వేలంలో లడ్డూ, ధనలక్ష్మి మాలను సొంతం చేసుకున్న శేఖర్



తుర్కయంజాల్: రాగన్నగూడలో రూ.7.65 లక్షలు పలికిన లడ్డూ



ఇబ్రహీంపట్నం రూరల్: రూ.2.50లక్షలకు లడ్డూను దక్కించుకున్న శ్యాంసుందర్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం: రూ.45 వేలకు లడ్డూ కైవసం చేసుకున్న అరవింద్



యాచారం: చింతపట్లలో రూ.56 వేలకు అమృతాసాగర్, కేసరి సాగర్ దంపతులు



యాచారం: నస్దిక్‌సింగారంలో రూ.1.77లక్షలకు లక్ష్మీప్రభాకర్‌రెడ్డి దంపతులు



ఇబ్రహీంపట్నం రూరల్: రూ.2.50లక్షలకు గణేశ్ లడ్డూ కైవసం చేసుకున్న రాజు

శక్తిని ప్రసాదించు గణనాథ!

డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై బీఆర్‌ఆర్ ఫౌండేషన్ వినూత్న ప్రచారం



ఉప్పరిగూడ గేట్ వద్ద పులిహోర పంపిణీ చేస్తున్న రామ్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: సమాజాన్ని, యువతను పట్టి పీడీస్తున్న మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై బీఆర్‌ఆర్ ఫౌండేషన్ శనివారం వినూత్నంగా ప్రచారాన్ని చేపట్టింది. నవరాత్రోత్సవాలు ముగియడంతో గణనాథులను వివిధ ప్రాంతాలల్లో నిమజ్జనం చేసేందుకు శోభాయాత్రగా తరలుతుంటే.. వాటికి స్వాగతం పలుకుతూ పులిహోర, వాటర్ బాటిల్స్‌ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తూ డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై అవగాహనను బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి కల్పిస్తున్నారు. ఉప్పరిగూడ గేట్ వద్ద టెంట్‌వేసి.. ఆ ఫౌండేషన్ సభ్యులు మైక్‌లలో మాదక ద్రవ్యాల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు.

ప్రభుత్వాలను తప్పుపట్టొద్దు

మనలో మార్పు రావాలి.. ప్రభుత్వాలను తప్పుపట్టొద్దు అప్పుడే మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా అరికట్టగలుగుతామని బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి అన్నారు. ఎక్కడ మాదక ద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా, విక్రయాలు, వినియోగిస్తున్న వాటి మూలాలను తొలగించాలన్నారు. అందుకు ప్రభుత్వానికి ప్రజల సహకారం ముఖ్యమన్నారు. సమాజాన్ని పీడీస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమి కొట్టే శక్తి ఆ గణనాథుడు ఇవ్వాలన్నారు. ప్రశాంతంగా వినాయక నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని ఆయన కోరారు.

కేంద్ర నిర్ణయం హర్షనీయం

బీజేపీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి

హస్తినాపురం: జీఎస్టీ పన్ను నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, ఈ నిర్ణయం తోప్రజలందరికీ మేలు చేకూరుతుందని బీజేపీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి అన్నారు. శనివారం బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సరస్వతీనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, నరేశ్‌యాదవ్, నూతి శ్రీనివాస్, విజయశ్రీ. అమరేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, మహేందర్‌రెడ్డి అమర్నాద్‌రెడ్డి, గోవర్ధన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ గంగాధర్

సీఐ గంగాధర్

కడ్తాల్: సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘా వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు నేరాలను అరికట్టవచ్చని సీఐ గంగాధర్ అన్నారు. మండల పరిధిలోని చరికొండలో సీసీ కెమెరాల ఏర్పాటులో భాగంగా 'ఊర్నిండ కన్నే'కార్యక్రమాన్ని శనివారం సీఐ గంగాధర్ ప్రారంభించారు. గ్రామస్తులు సమకూర్చుకున్న రూ.1.31లక్షలతో గ్రామంలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. అనంతరం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన గ్రామ యువతను, పెద్దలను పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్, కానిస్టేబుల్ శివదత్త, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి



లక్ష్మీపతిగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

ఎంపీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మీపతిగౌడ్

యాచారం: గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి దృష్టి సారించామని నల్లవెల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఈదులకంటి లక్ష్మీపతిగౌడ్ అన్నారు. శనివారం గ్రామంలో పలుపార్టీల నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపత్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం చేకూరుతుందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లతో పెద్దలకే న్యాయం జరుగుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, గృహనిర్మాణాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలతో పేదల్లో సంతోషం నింపిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించుకునేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో రమావత్ చందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య, వెంకటయ్య, శ్రీశైలం, హరికిషన్, కిషన్‌నాయక్, రమేశ్, బుచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల్లో సీపీఎం పాత్ర కీలకం

హస్తినాపురం: భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎల్‌బీనగర్ సర్కిల్ సీపీఎం పార్టీ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అన్నారు. ఎల్‌బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో హస్తినాపురంలోని నందనవనం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సర్కిల్ కమిటీ సమావేశంలో ఆలేటి ఎల్లయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుచ్చుకుని ప్రజా ఉద్యమాల్లో సీపీఎం పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, దండు రాధ, పురుషోత్తంచారి, బి.దుర్గారావు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

10న తుది జాబితా

- గ్రామ పంచాయతీల్లో ఓటరు లిస్ట్, పోలింగ్ కేంద్రాల ప్రదర్శన
- రేపటి వరకు అభ్యంతరాల స్వీకరణ

ఆమనగల్లు: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు లిస్ట్, పోలింగ్ కేంద్రాలను ప్రకటించారు. ఈ మేరకు ఆమనగల్లు ఎంపీడీఓ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఓటరు లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్‌ను ప్రదర్శించారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుసుమమాధురి మాట్లాడుతూ.. ఓటరు లిస్ట్, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈనెల 8 లోపు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ నెల 8న ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని ఆమె వివరించారు. ఏవైనా అభ్యంతరాలు వస్తే ఈనెల 9న వాటిని పరిష్కరించి 10వ తేదీన ఓటరు లిస్ట్, పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల చేస్తామని ఎంపీడీఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, ఝాన్సీ, సిబ్బంది కవిత, రమేశ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

14 ఎంపీటీసీ స్థానాలకు..

యాచారం: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించారు. మండల స్థాయి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీఓ రాధారాణి విడుదల చేశారు. దీంతో పాటు మండల పరిధిలోని 14 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఆయా గ్రామాల్లో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రకటించారు. అభ్యంతరాలుంటే ఈ నెల 8 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10వ తేదీన ఫైనల్ జాబితా ప్రకటిస్తామని తెలిపారు.

అందుబాటులో ఓటరు జాబితా

మంచాల: స్థానిక సంస్థల ఎన్నికలు–2025 షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యాలయాల్లో డ్రాఫ్ట్ ఓటరు జాబితాను అందుబాటులో ఉంచామని ఎంపీడీఓ బాల శంకర్ అన్నారు. శనివారం ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉందన్నారు. అభ్యంతరాలుంటే ఈ నెల 8వ తేదీ లోపు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కడ్తాల్: ఓటరు ముసాయిదా జాబితాను ఆవిష్కరిస్తున్న కార్యదర్శి అల్లాజీ, సిబ్బంది

ఓటరు ముసాయిదా జాబితా విడుదల

కడ్తాల్: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన ఓటరు ముసాయిదా జాబితాను అధికారులు విడుదల చేశారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేశామన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే ఈనెల 8 తేది వరకు తెలియజేయాలని కోరారు. అదే విధంగా ఈనెల 10 వ తేదీన ఓటరు తుది జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



మంచాల: ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ బాలశంకర్

రేపు అఖిలపక్ష నాయకులతో సమావేశం

ఇబ్రహీంపట్నం: ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలుంటే సోమవారం వరకు ఎంపీడీఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని ఎంపీడీఓ వెంకటమ్మ తెలిపారు. 2025 ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్ జాబితాను శనివారం పబ్లిష్ చేశారు. ఆమె మాట్లాడుతూ ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు అన్ని రాజకీయపక్షాల నాయకులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



ఆమనగల్లు: ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు లిస్టు ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ కుసుమమాధురి



యాచారం: ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రకటిస్తున్న ఎంపీడీఓ రాధారాణి



ఇబ్రహీంపట్నం: జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీఓ వెంకటమ్మ